క్లుప్తంగా

శాకంబరీదేవిగా పైడితల్లి



విజయనగరం టౌన్: గురుపౌర్ణమి పురస్కరించుకుని, వనంగుడిలో కొలువైన పైడితల్లి అమ్మవారిని గురువారం ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ కూరగాయల అలంకరణలో శాకంబరీదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే ఆలయ ఆవరణలో వేదపండితులు వెలువలపల్లి నరసింహమూర్తి, ఎ.సాయికృష్ణ, దూసి శివప్రసాద్‌లు శాస్త్రోక్తంగా చండీయాగం చేశారు.

బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపాల్ నాగలక్ష్మి

విజయనగరం టౌన్: స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా మండపాక నాగలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆమెకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి, ఘనస్వాగతం పలికారు.

ఎస్సైకు ఎస్పీ అభినందనలు



ఎస్సై సన్యాసినాయుడుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్

డెంకాడ: ఎస్సై ఎ.సన్యాసినాయుడును ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి కృషి చేసినందుకు గాను, అలాగే నేరాల నియంత్రణకు దోహదపడే సీసీ కెమెరాలను డెంకాడ మండలంలో ఎక్కువగా ఏర్పాటు చేయడంలో చేసిన కృషికి గాను ఆయనను ఎస్పీ కార్యాలయానికి పిలిపించుకుని మరీ ఆయనకు ప్రశంసాపత్రం, అవార్డు అందజేసి, సత్కరించారు. ఇదే స్ఫూర్తితో మరింత బాగా పనిచేస్తానని ఎస్సై సన్యాసినాయుడు తెలిపారు.

ఆరోగ్య తనిఖీలు



శిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

విజయనగరం టౌన్: స్థానిక వైఎస్సార్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీసత్తెమ్మ హెల్ప్‌లైన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వస్తున్న వారికి ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఎం.ఉమామహేశ్వరరావు, కార్యదర్శి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో ద్వితీయ స్థానంలో విజయనగరం

విజయనగరం: పారిశుధ్య నిర్వహణలో రాష్ట్రంలోని 17 నగరపాలక సంస్థల్లో విజయనగరానికి ద్వితీయ స్థానం లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరపాలక సంస్థల్లో చేపడుతున్న పారిశుధ్య చర్యలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయగా 64.9 శాతం వృద్ధిరేటుతో రెండో స్థానంలో విజయనగరం నిలిచిందన్నారు. ఇంటింటి చెత్త సేకరణ, కాలువల్లోని పూడికతీతలు, వీధుల్లో చెత్త కుప్పలు లేకుండా చేయడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో తొలిస్థానం సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

నేడు జిల్లా కేంద్రానికి ఏపీజేఏసీ చైర్మన్ రాక

భోగాపురం: విజయనగరం జిల్లా కేంద్రానికి ఏపీజేఏసీ చైర్మన్ విద్యాసాగర్, కార్యదర్శి డీవీ రమణలు శుక్రవారం విచ్చేస్తున్నట్లు ఏపీజేఏసీ భోగాపురం తాలూకా యూనిట్ చైర్మన్ కొమ్మూరు దుర్గారావు, కార్యదర్శి అప్పలనాయుడులు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. వారి రాకను పురస్కరించుకుని, చేసే ర్యాలీని విజయవంతం చేయాలని, ర్యాలీ అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉద్యోగుల సమస్యలపై చర్చ ఉంటుందని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, పెన్షనర్లంతా హాజరు కావాలని కోరారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



ధర్మపురి రోడ్డులోని ఆలయంలో షిర్డీసాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం



పూసపాటిరేగ: నక్కానపేట ఆలయంలో ప్రత్యేకాలంకరణలో షిర్డీసాయిబాబా

వాడవాడలా గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. హిందూ సంప్రదాయం ప్రకారం గురువును పూజించేందుకు విశేషమైనదిగా గురువారాన్ని భావిస్తారు. ఈ నేపథ్యంలో గురుపౌర్ణమి కలిసివచ్చిన ఇదేరోజును ఏటా గురుపౌర్ణమి నిర్వహిస్తూ అష్టాదశపురాణాల ద్వారా సర్వమానవాళికి జ్ఞానాన్ని అందించిన వేదవ్యాసుని ఆదిగురువుగా పరిగణిస్తూ పూజలు చేస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇదిలా ఉంటే ఇదేరోజున షిర్డీ సాయిబాబాను పూజిస్తుండడం విశేషం. విద్యాసంస్థల్లో వ్యాసుని చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజించగా, ఆలయాల్లో కొలువైన బాబాను భక్తులు దర్శించి, ప్రత్యేక పూజలు, అర్చనలు, క్షీరాభిషేకాలు చేసి, గురువుల పట్ల తమకున్న భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.

–విజయనగరం, నెల్లిమర్ల నెట్‌వర్క్



పూసపాటిరేగ: సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు



భక్తులతో కిక్కిరిసిన విజయనగరంలోని షిర్డీసాయిబాబా మందిరం



పూసపాటిరేగ: సాయి స్థూపం వద్ద భక్తుల సందడి



విజయనగరం అర్బన్: నగరంలోని సత్య డిగ్రీ కళాశాలలో గురుపౌర్ణమి వేడుకల్లో కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు



విజయనగరం: నగరంలోని రెడ్‌క్రాస్ యోగా శిక్షణ కేంద్రంలో యోగా గురువును సన్మానిస్తున్న సభ్యులు



నెల్లిమర్ల కందర్ప కాలనీలో జయరాం మాస్టారును సత్కరిస్తున్న దృశ్యం



విజయనగరం టౌన్: విజయనగరంలోని వనంగుడిలో వేదార్చన నిర్వహిస్తున్న వేదపండితులు



విజయనగరం అర్బన్: విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వ్యాస మహర్షి చరిత్రను వివరిస్తున్న అధ్యాపకులు, తదితరులు

నేటి నుంచి బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ సమావేశాలు



వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గదల సన్యాసి నాయుడుఅ

నెల్లిమర్ల రూరల్: మండల వ్యాప్తంగా ఈ నెల 12వ తేదీ నుంచి బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ పేరిట నిర్వహించే రచ్చబండ సమావేశాలను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గదల సన్యాసినాయుడు ఓ ప్రకటనలో గురువారం కోరారు. అనంతరం రచ్చబండ సమావేశాల షెడ్యూల్ విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో మల్యాడ, ఒమ్మి, సతివాడ, తమ్మాపురం, తంగుడుబిల్లి గ్రామాల్లో శుక్రవారం రచ్చబండ సమావేశాలు జరుగుతాయని, 12న ఏటీ అగ్రహారం, దన్నానపేట, రామతీర్థం, సీతారామునిపేట, గొర్లిపేట, కొత్తపేట, సారిపల్లి, పూతికపేట, కొండగుంపాం, గరికిపేట..13న టెక్కలి, చంద్రంపేట, గుషిణి..14న కొండ వెలగాడ, చిన్నబూరాడ పేట, పెద్దబూరాడ పేట, పారసాం గ్రామాల్లో సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలోని వైఫల్యాలను ఎండగట్టి, సీఎం చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను జనంలోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించండి



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న ఆర్వో నూకరాజు

నెల్లిమర్ల: ఓటరు జాబితా తయారీలో అప్రమత్తంగా వ్యవహరించాలని బీఎల్‌వోలకు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.నూకరాజు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా రూపకల్పనపై ఐదు రోజుల పాటు బీఎల్‌వోలకు ఇవ్వనున్న శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి పక్కాగా ఓటరు జాబితా రూపొందించాలన్నారు. జాబితాలోని పేర్ల మార్పులు, చేర్పులపై దృష్టి సారించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి, యువతీ, యువకులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు కె.శ్రీకాంత్, ఎంపీడీవో కార్యాలయ ఏవో సుదర్శనం, ఎలక్షన్ డీటీ వీవీఆర్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వండి



మద్దతు ఇవ్వాలని కోరుతూ ఐక్యత చాటుతున్న యూనియన్ నాయకులు

విజయనగరం గంటస్తంభం: ఇంజినీరింగ్, నాన్ పీహెచ్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి చేపట్టే నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు కోరుతున్నారు. ఇదే విషయమై నగరంలోని ఎన్‌పీఆర్ భవన్, ప్రజాసంఘాల కార్యాలయం, కేఎల్ పురం నందు ఎస్.రామునాయుడు అధ్యక్షతన గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బేసిక్ వేతనం రూ.21 వేలు, టెక్నికల్ వేతనం రూ.24,500 ఇవ్వాలని సమావేశంలో ప్రభుత్వానికి యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.జగన్మోహనరావు మాట్లాడుతూ 2023 డిసెంబరు 26 నుంచి జనవరి 10వ తేదీ వరకు 17 రోజులు సమ్మె జరిగిందని, అప్పటి మంత్రివర్గం సంబంధిత అధికారులతో రాతపూర్వకంగా జరిగిన ఒప్పందాలకు నేటికీ జీవోలు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆప్కాస్‌లో ఉద్యోగి అని నమోదు కావడంతో తల్లికి వందనంతో సహా సంక్షేమ పథకాలేవీ రావడం లేదన్నారు. ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండానే 60 ఏళ్లకు రిటైర్‌మెంట్ చేస్తున్నారని, మృతి చెందిన వారి పిల్లలకు కూడా ఉపాధి కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. థర్డ్ పార్టీ కార్మికులకు పక్కాగా ప్రతి నెలా 10వ తేదీలోపు జీతాలు చెల్లించాలని, పండగ, జాతీయ సెలవు దినాలు, సిక్, క్యాజువల్ లీవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సుధారాణి, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డెంకాడ: మండలంలోని చింతలవలస ఏపీఎస్పీ బెటాలియన్, రాజపులోవ, అక్కివరం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆ శాఖ అధికారి జి.సురేష్ బాబు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఏపీఎస్పీ బెటాలియన్ సబ్‌స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం, రఘుమండ, గుండాలపేట తదితర గ్రామాలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రాజపులోవ సబ్‌స్టేషన్ పరిధిలోని మోపాడ, జగన్నాథపురం గ్రామాలకు పూర్తిగా, మోదవలస గ్రామంలో కొంత భాగానికి ఉదయం 7 నుంచి 2 గంటల వరకు, అక్కివరం సబ్‌స్టేషన్ పరిధిలోని బంటుపల్లి, పేడాడ, ఆర్.తమ్మాపురం, గంట్లాం, బెల్లాం, చినఅమకాం, అమకాం గ్రామాలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

విజయనగరం ఫోర్ట్: నగరంలోని కణపాక, సంజీవయ్య కాలనీ, భవానీనగర్, ఆర్టీవో ఆఫీస్, లలితనగర్ ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ఆ శాఖ ఈఈ త్రినాథరావు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనుల నేపథ్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బియ్యం వేలం

బొండపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల దాడులు చేసి పట్టుకున్న పీడీఎస్ బియ్యానికి గురువారం వేలం పాట నిర్వహించారు. ఇందులో కె.సూర్యనారాయణ కేజీ 25రూపాయిల 50పైసలు చొప్పున పాట దక్కించుకున్నట్టు సీఎస్‌డీటీ తిరుపతిరావు విలేకరులకు తెలిపారు.

రక్షిత మంచినీటి పథకాలు పరిశుభ్రం



వెదుళ్లవలస రక్షిత మంచినీటి పథకాన్ని పరిశుభ్రం చేయిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు

డెంకాడ: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ఉన్న మొత్తం 68 రక్షిత మంచినీటి పథకాల్లో పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నారు. గురువారం ఒక్క రోజే 22 గ్రామ పంచాయతీల్లోని 61 పథకాలను శుభ్రం చేశారు. తాగునీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ వేసి మరీ శుభ్రం చేయించడం జరిగిందని, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందివ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. తాగునీటి పథకాలు బాగా పని చేసేలా, శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన నాలుగు పంచాయతీల్లోని ఏడు రక్షిత మంచినీటి పథకాలను శుక్రవారం శుభ్రం చేయించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని గుణుపూరు, బొడ్డవలస, డెంకాడ, కొండరాజుపేట, వెదుళ్లవలస, జొన్నాడ, చింతలవలస గ్రామాల్లోని కాలువల్లో పూడికలు తీయడం జరుగుతుందన్నారు.

ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు



నారాయణ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సు వద్ద పోలీసు, సిబ్బంది

విజయనగరం క్రైమ్: సంకల్పం కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు విద్యాసంస్థల్లో ఫిర్యాదుల పెట్టెలను పోలీసులు గురువారం ఏర్పాటు చేశారు. ఏ విద్యార్థి అయినా ఎవరి చేతనైనా ఎటువంటి ఇబ్బంది పడినా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు పత్రం రాసి, ఈ పెట్టెల్లో వేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టౌన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.

మహాలక్ష్మి మైనింగ్‌లో అధికారుల పరిశీలన



మైనింగ్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్, మైనింగ్ అధికారులు

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలంలోని దేవాడ రెవెన్యూ పరిధిలో గల మహాలక్ష్మి మైనింగ్‌ను డిప్యూటీ కలెక్టర్ ఇ.మురళీతో కలిసి భూగర్భజల అధికారి రాంబాబు, రెవెన్యూ అధికారులు గురువారం పరిశీలించారు. మైనింగ్‌లో అనుమతులకు మించి తవ్వకాలు జరుగుతున్నాయని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ సీఎం కె.పవన్‌కల్యాణ్ ఆదేశాలతో సంబంధిత శాఖ అధికారులు మైనింగ్ ప్రాంతంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మైనింగ్ ప్రాంతాన్ని, మ్యాప్‌ను పరిశీలించారు. మైనింగ్ యాజమాన్య ప్రతినిధులు ఎంత పరిధిలో అనుమతులు తీసుకున్నారు, ఎంత పరిధిలో ఏ మేరలో తవ్వకాలు జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ తవ్వకాలు, తవ్వకాల పరిధికి సంబంధించి సర్వేయర్లతో సర్వే జరిపి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ సీహెచ్.బంగార్రాజుకు సూచించారు.

నవధాన్యాల సాగు పరిశీలన



బొడ్డాంలో నవధాన్యాల సాగును పరిశీలించిన డీపీఎం

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి పంచాయతీలో సాగు చేస్తున్న నవధాన్యాల సాగును ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.ఆనందరావు గురువారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సాగు పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు సాగువల్ల ఎరువులు ఖర్చు తగ్గుతుందన్నారు భూమిలో జీవవైవిధ్యం పెరిగి వివిధ రకాల పోషకాలను పంటకు అందించటం వల్ల పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రైతాంగం నవధాన్యాల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావు, మాస్టర్ ట్రైనర్ ఈశ్వర్రావు, యూనిట్ ఇంచార్జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.